## సింగరేణి పీఆర్వోకు డాక్టరేట్

శ్రీకాంత్

కలెక్టరేట్, ఫిబ్రవరి 10: సింగరేణి పీఆర్వో శ్రీరాముల శ్రీకాంత్ జర్నలిజంలో డాక్టరేట్ పొందారు. జిల్లా కేంద్రంలోని కాపువాడకు చెందిన శ్రీరాముల మల్లేశం-దేవిక దంపతుల కుమారుడు శ్రీకాంత్ ఎమ్మెస్సీ ఎలక్ట్రానిక్స్, ఎంబీఏ పూర్తి చేశారు. ఓ పత్రికలో ఏడేళ్ల పాటు సబ్ ఎడిటర్‌గా, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హైదరాబాద్ శాఖలో జూనియర్ గ్రేడ్ ఐఐఎస్ అధికారిగా మూడేళ్ల పాటు సేవలందించారు. ఎనిమిదేళ్లుగా సింగరేణి కాలరీస్‌లో వెల్ఫేర్ ఆఫీసర్‌గా, పర్సనల్ అధికారిగా పనిచేసి, ప్రస్తుతం హైదరాబాద్‌లో కంపెనీ ప్రజా సంబంధాల అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జర్నలిజంపై ఉన్న మక్కువతో 'రోల్ ఆఫ్ సోషల్ మీడియా ఇన్ సోషల్ అండ్ పొలిటికల్ మూమెంట్స్ ఏ కేస్ స్టడీ ఆఫ్ తెలంగాణ మూమెంట్' అంశంపై నిజామాబాద్‌లోని తెలంగాణ విశ్వవిద్యాలయంలో పరిశోధన చేయగా, డాక్టరేట్ ప్రదానం చేశారు. శ్రీకాంత్‌ను కో-ఆర్డినేషన్ జీఎం, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి ఎం సురేశ్ అభినందించారు.

## ముగ్గురు తహసీల్దార్ల బదిలీ

కలెక్టరేట్, ఫిబ్రవరి 10: జిల్లాకు చెందిన ముగ్గురు తహసీల్దార్లను బదిలీ చేశారు. డీఆర్డీవోలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న కాళీచరణ్ కామారెడ్డికి, కరీంనగర్ అర్బన్ తహసీల్దార్‌గా కొనసాగుతున్న వీ రమేశ్ పెద్దపల్లికి, జమ్మికుంట తహసీల్దార్ రజినీ మంచిర్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. వీరి స్థానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి రమేశ్, సిద్దిపేట జిల్లా నుంచి రామేశ్వర్‌ను జిల్లాకు కేటాయించారు.

# స్వీట్లు పంచి.. పటాకులు కాల్చి

కొత్తపల్లి, ఫిబ్రవరి 10: పీవీ ఆర్థిక సంస్కరణలకు ఆజ్యం పోయడంతోనే దేశం ఉన్న తస్థితికి ఎదిగిందని టీఎన్జీవోస్ కేంద్ర కార్యదర్శి మారం జగదీశ్వర్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పీవీకి భారతరత్న ప్రకటించడాన్ని స్వాగతిస్తూ శనివారం నగరంలోని టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యాలయంలో మిఠాయిలు పంచి, పటాకులు కాల్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, పీవీ తన పరిపాలనతో తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటాడని కొనియాడారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణ్‌రావు, అసోసియేట్ అధ్యక్షుడు రాగి శ్రీనివాస్, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, మహిళా జేఏసీ చైర్మన్ ఇరుమళ్ల శారద, నాయకులు పోలు కిషన్, వెలిచాల సుమంతరావు, ప్రభాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రమేశ్ గౌడ్, పవన్‌కుమార్, రాజేశ్వర్‌రావు, రాజమల్లయ్య, వెలిచాల శ్రీనివాస్‌రావు, సల్వాజి తిరుమల్‌రావు, ప్రసాద్‌రెడ్డి, కరుణాకర్, ప్రతాప్, కిషన్, శంకర్, శ్రీనివాస్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోట రామస్వామి, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌టౌన్: స్వీట్లు పంచిపెడుతున్న పీవీ సేవా సమితి నాయకులు, కార్యకర్తలు

### పీవీని ఆదర్శంగా తీసుకోవాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 10: మాజీ ప్రధాని పీవీ నర్సింహారావును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, సీనియన్ సిటిజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఉచ్చిడి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పీవీకి భారతరత్న ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సముద్రాల జనార్దన్‌రావు, డేకేర్ సెంటర్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల కేశవరెడ్డి, ప్రతినిధులు మోసం అంజయ్య, చింతల సత్యనారాయణ, శ్రీధర్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

- పీవీకి భారతరత్న ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా వ్యాప్తంగా సంబురాలు

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 10: మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు దేశ భారతరత్న పురస్కారాన్ని ప్రకటించడంపై ఎన్జీవో పీవీ సేవా సమితి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకొన్నారు. అలాగే హుజూరాబాద్‌ను పీవీ పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో పీవీ సేవా సమితి అధ్యక్షుడు తూమ్ వెంకట్‌రెడ్డి, సెక్రటరీ బత్తుల మనోజ్, కౌన్సిలర్లు ఎం స్వరూపాముత్యం రావు, టీ రాజేంద్రప్రసాద్‌తో పాటు వైద్యులు రామలింగారెడ్డి, టీ విద్యాసాగర్, పీవీ సేవా సమితి నాయకులు టీ మాధవ రావు, కే శ్రీహరి, బీ సురేశ్‌గౌడ్, ఎం కన్నయ్య, ఆర్ తిరుపతిరెడ్డి, ఏ సమ్మయ్య, పసుల స్వామి, ఏ చంద్రశేఖర్, రమేశ్, రామచందర్, వినోద్ పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయం

ధోబీఘాట్ ఆవరణలో రజక సంఘం నాయకులతో మేయర్ సునీల్‌రావు

- మేయర్ యాదగిరి సునీల్‌రావు
- ధోబీఘాట్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

కార్పొరేషన్, ఫిబ్రవరి 10: నగరంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పాలకవర్గం ముందుకు సాగుతున్నదని మేయర్ యాదగిరి సునీల్ రావు పేర్కొన్నారు. స్థానిక 34వ డివిజన్‌లో ధోబీఘాట్ వద్ద పలు అభివృద్ధి పనులకు శనివారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలో నాలుగేళ్లలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పెద్ద ఎత్తున నిధులు విడుదల కావడంతో ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులు చేశామని పేర్కొన్నారు. శివారు డివిజన్లలో కొత్తగా వెలిసే కాలనీల్లో సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిచ్చి పనులు చేపట్టామన్నారు. రజక కులవృత్తిని ప్రోత్సహించేందుకు ఆధునిక ధోబీ ఘాట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహకారంతో కేసీఆర్ పాలనలో నగరానికి రూ. 500 కోట్లకు పైగా ప్రత్యేక నిధులు వచ్చాయని, వీటితో అన్ని డివిజన్లలో ప్రధాన సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అంజుమ్, బర్కత్ అలీ, బల్దియా అధికారులు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాపర్టీ షో విజయవంతం

కార్పొరేషన్, ఫిబ్రవరి 10: నిర్మాణ రంగానికి సంబంధించి నమస్తే తెలంగాణ-తెలంగాణ టుడే సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాపర్టీ షో విజయవంతమైంది. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఉన్న రెవెన్యూ గార్డెన్‌లో శుక్ర, శనివారాల్లో కొనసాగిన ఈ ప్రాపర్టీ షోలోని ఆయా స్టాల్స్‌ను 12 వందల మందికి పైగా సందర్శించారు. కాగా, హైదరాబాద్‌తో పాటు జిల్లాకు చెందిన వివిధ రియల్ ఎస్టేట్, బిల్డర్స్ సంస్థలు, నిర్మాణ రంగానికి సంబంధించిన సోలార్, సిమెంట్, వుడ్ సంస్థలు, నిర్మాణాలకు రుణాలు అందించే బ్యాంకులు, వివిధ ఫైనాన్స్ సంస్థలు ఈ ప్రాపర్టీ షోలో పాల్గొన్నాయి.

## ఈవీఎంలు సిద్ధం చేయాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 10: పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. నగరంలోని ఈవీఎంల గోడౌన్‌లో కొనసాగుతున్న ఓటింగ్ యంత్రాల మొదటి స్థాయి తనిఖీలను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎంల రక్షణ, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్నికల సంఘం ఆదేశించిందని, ఈమేరకు సంబంధితాధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, డీఆర్వో కిరణ్‌కుమార్, ఆయా పార్టీల ప్రతినిధులు మడుపు మోహన్, సత్తినేని శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, ఆగయ్య, గాలి అనిల్‌కుమార్, బర్కత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల ఎఫ్ఎల్‌సీని పరిశీలిస్తున్న కలెక్టర్

## రేషన్ బియ్యం పక్కదారి పట్టించిన డీలర్

- ఆరుగురిపై కేసు.. ముగ్గురి అరెస్ట్
- ఏసీపీ జీవన్‌రెడ్డి వెల్లడి

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 10: పేదలకు అందించాల్సిన పీడీఎస్ బియ్యాన్ని దళారికి విక్రయిస్తున్న రేషన్ డీలర్‌ను హుజూరాబాద్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. శనివారం రాత్రి హుజూరాబాద్‌లోని టౌన్ సీఐ కార్యాలయంలో హుజూరాబాద్ ఏసీపీ ఎల్ జీవన్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. హుజూరాబాద్ మండలం చెల్పూరుకు చెందిన రేషన్ డీలర్ షహనా సుల్తానా చెల్పూరుతో పాటు తోకలపల్లిలోని రేషన్ షాపును ఇన్‌చార్జి డీలర్‌గా నడిపిస్తున్నారు. శనివారం ఆమె భర్త రహీమొద్దీన్ సహకారంతో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కరీంనగర్‌కు చెందిన రేవెల్లి అనిల్‌కుమార్‌కు రూ.16 కిలో చొప్పున విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. మహేంద్ర ట్రాలీ వాహనం ద్వారా డ్రైవర్ రేవెల్లి జంపయ్యకు అప్పగించగా, అప్పటికే రాజపల్లి వద్ద మాటు వేసి ఉన్న ఎస్ఐ సాంబయ్యగౌడ్, ఐడీ పార్టీ పోలీసులు.. వాహనాన్ని పట్టుకొన్నారు. డ్రైవర్ రేవెల్లి జంపయ్యతో పాటు వాహనం వెంట ఉన్న రేషన్ డీలర్ భర్త రహీమొద్దీన్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. ఇలా కొన్ని నెలలుగా రేషన్ బియ్యం దందా నడిపిస్తున్నట్లు నిందితులు అంగీకరించారని ఏసీపీ వెల్లడించారు. రేషన్ డీలర్ షహనా సుల్తానాతోపాటు ఆమె భర్త రహీమొద్దీన్, ట్రాలీ డ్రైవర్ రేవెల్లి జంపయ్యను అరెస్టు చేసినట్లు తెలిపారు. రేషన్ బియ్యం దందాతో సంబంధం ఉన్న చెల్పూరుకు చెందిన మాజీ డీలర్ సమ్మయ్య, కరీంనగర్‌కు చెందిన అనిల్‌కుమార్‌తో పాటు కామారెడ్డికి చెందిన మరో వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఏసీపీ చెప్పారు. పీడీఎస్ బియ్యం దుర్వినియోగం చేస్తే పీడీయాక్టు నమోదు చేస్తామన్నారు. సమావేశంలో హుజూరాబాద్ టౌన్ ఇన్‌చార్జి సీఐ బీ సంతోష్ కుమార్, ఎస్ఐ సాంబయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### రేషన్ డీలర్‌పై సివిల్ సప్లయ్ అధికారుల కేసు

తోకలపల్లి గ్రామంలో ఇన్‌చార్జి రేషన్ డీలర్ ఎండీ షహనా సుల్తానా నడిపిస్తున్న షాపును హుజూరాబాద్ డీటీసీఎస్ టీ వసంతరావు, ఎఫ్ఐ ఈ వినోద్‌కుమార్ తనిఖీ చేశారు. ఆమెకు ఇచ్చిన రేషన్ బియ్యంలో 13 క్వింటాళ్ల 64 కిలోలు తక్కువ ఉన్నట్లు గుర్తించి 6ఏ కేసు నమోదు చేశారు. తదుపరి చర్యల కోసం కలెక్టర్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారులకు నివేదిక అందించినట్లు వారు తెలిపారు.

## మాంటిస్సోరిలో ఆకట్టుకున్న అన్వేషణ్-24


విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

కొత్తపల్లి, ఫిబ్రవరి 10: నగరంలోని మాంటిస్సోరి పాఠశాలలో శనివారం నిర్వహించిన అన్వేషణ్-2024 కార్యక్రమం ఆకట్టుకుంది. విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనల గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పిన్నింటి నారాయణరెడ్డి, డైరెక్టర్ పిన్నింటి సంగీతారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు సొంతంగా ఆలోచించే స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ వాణి, అంజిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన యువతి అరెస్ట్

రాంనగర్, ఫిబ్రవరి 10: నిరుద్యోగ యువకుల అవసరాలను ఆసరాగా చేసుకొని ఉద్యోగాలు ఇప్పిస్తానని రూ. ఐదున్నర లక్షలు తీసుకొని మోసం చేసిన కిలాడీ లేడిని టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. హనుమకొండ జిల్లాకు చెందిన పోలేపల్లి ప్రత్యూష ప్రస్తుతం నగరంలోని ముకరంపురలో ఉంటున్నది. కొద్ది రోజులుగా ఉద్యోగాలు ఇప్పిస్తానని కొంతమంది దగ్గర ఐదున్నర లక్షలు వసూలు చేసింది. ఉద్యోగం ఇప్పించకపోగా తప్పించుకు తిరుగుతుండడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. శనివారం ప్రత్యూషను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు టూటౌన్ సీఐ వెంకటేశ్ తెలిపారు.

## చురుగ్గా గృహజ్యోతి వివరాల సేకరణ

ముకరంపుర, ఫిబ్రవరి 10: గృహజ్యోతి అమలుకు సంబంధించి వివరాల సేకరణ ప్రక్రియను వేగవంతం చేశారు. గ్రామాల్లో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కనెక్షన్ వారీగా సేకరిస్తున్న సమాచారాన్ని అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. శనివారం బొమ్మకల్ సెక్షన్ పరిధిలోని గృహజ్యోతి డేటా సేకరణను టౌన్ డీఈ రాజం పరిశీలించారు. ఏఈ తిరుపతి, ఎల్ఐ ప్రకాశ్, జేఎల్ఎం రాకేశ్ ఉన్నారు.

## నాఫ్స్‌కాబ్ చైర్మన్ ఎంపికపై హర్షం

సైదాపూర్, ఫిబ్రవరి10: నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఎన్‌సీడీసీ), బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్‌గా వరుసగా రెండోసారి నామినేట్ కావడంపై సింగిల్‌విండో చైర్మన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కొండూరికి అభినందనలు తెలిపారు.

## ఓట్ల కోసమే బండి పాదయాత్ర

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 10: ఓట్ల కోసమే ఎంపీ బండి సంజయ్ పార్లమెంట్ నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టినట్లు కాంగ్రెస్ జిల్లా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి ఆరోపించారు. నగరంలోని ప్రెస్ భవనంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రజల సమస్యలను వినిపించాల్సిన బండి సంజయ్ పాదయాత్ర ఎలా చేస్తాడని ప్రశ్నించారు.? పీవీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. నాయకులు మోహన్, రహిత్ హుస్సేన్ పాల్గొన్నారు.

## భక్తులకు ఏర్పాట్లు చేయాలి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 10: సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్టీసీ కరీంనగర్ ఆర్ఎం సుచరిత అన్ని డిపోల అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో గల సమావేశ మందిరంలో జాతర ఏర్పాట్లపై శనివారం ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ, 11 డిపోల పరిధిలో ప్రయాణికులకు సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రయాణికుల రద్దీకి తగ్గట్టు బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఆర్ఎంలు భూపతిరెడ్డి, సత్యనారాయణ, డీఎంలు మల్లేశం, మల్లయ్య పాల్గొన్నారు.

## వైభవంగా పవిత్రోత్సవాలు

వీణవంక, ఫిబ్రవరి 10: మామిడాలపల్లిలోని భూనీలా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పుష్కర బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో మయూరగిరి పీఠాధిపతి, శాతాధిక ప్రతిష్ఠాపనాచార్యుడు నమిలికొండ రమణాచార్యులు, ఆలయ అర్చకుడు సంతోష్‌కుమార్, అధ్యక్షుడు దాచేపల్లి సత్యనారాయణ, ఎంపీటీసీ మూల రజిత-పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ బండ సుజాత-కిషన్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతర పనులు ప్రారంభం

శంకరపట్నం (తిమ్మాపూర్), ఫిబ్రవరి10: శంకరపట్నం మండలం కేశవపట్నంలో నిర్వహించే సమ్మక్క, సారలమ్మ జాతర పనులను ఎంపీడీవో శ్రీవాణి శనివారం ప్రారంభించారు. మంచినీటి వసతి, తాత్కాలిక మరుగుదొడ్లు, భక్తులు వేచి ఉండే స్థలం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. సమ్మక్క, సారలమ్మను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జాతర నిర్వహణ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎక్స్ ప్లోరికాలో వార్షిక క్రీడా వేడుకలు

కొత్తపల్లి, ఫిబ్రవరి 10: నగరంలోని ఎక్స్ ప్లోరికా పాఠశాల వార్షిక క్రీడా దినోత్సవం పద్మనగర్ పారమిత హెరిటేజ్ క్రీడా మైదానంలో ఖేలో-కూదో మౌజ్ మనావో పేరిట శనివారం ఘనంగా నిర్వహించారు. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా. ఈ ప్రసాద్ రావు పాఠశాల పతాక ఆవిష్కరణ చేసి, పావురాలను గాలిలోకి వదిలారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడోత్సవాలను ప్రారంభించారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేశ్, ప్రాచీ, వినోదరావు, వీయూఎం ప్రసాద్, ప్రధానోపాధ్యాయిని శర్మిష్ఠ బసు, సమన్వయకర్తలు బల్వీర్ కౌర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హైవోల్టేజీతో గృహోపకరణాలు దగ్ధం

మానకొండూర్, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలోని పద్మశాలీ వీధిలో హైవోల్టేజీతో 15 కుటుంబాలకు చెందిన ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. దాదాపు రూ.లక్ష నష్టం వాటిల్లినట్లు స్థానికులు శనివారం మానకొండూర్ సబ్‌స్టేషన్ ఏఈ ఫసీ అహ్మద్‌కు అందించిన వినతి పత్రంలో తెలిపారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

మానకొండూర్, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలోని ముంజంపల్లి రోడ్డులో శుక్రవారం రాత్రి తాళం వేసిన ఓ ఇంట్లో చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బీరువాలో దాచిన రూ.20 వేల నగదు, 15 తులాల వెండి ఎత్తుకెళ్లినట్లు బాధిత కుటుంబ సభ్యుడు మడుపు ప్రేమ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కరీంనగర్ క్లూస్ టీం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

## నేడు ఉచిత శిక్షణ శిబిరం

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 10: నగరంలోని శ్రీసత్యసాయి సేవా మందిరంలో ఆదివారం ఉదయం పది నుంచి సాయంత్రం 6 గంటల వరకు విపత్తు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉచిత శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీసత్యసాయి సేవా సంస్థల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పాల్తెపు లింగమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విపత్తులు, అగ్ని ప్రమాదాలు, వరదలు, రోడ్డు ప్రమాదాల నివారణ, గుండెపోటు, ఫిట్స్ వచ్చిన సమయంలో ఎలా ఎదుర్కొవాలో నిపుణులు వివరిస్తారని పేర్కొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

విద్యానగర్, ఫిబ్రవరి 10: మానేరు వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం రెనే దవాఖాన సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్ పరీక్షలు చేసి, అవసరమైన మందులు పంపిణీ చేశారు.

## కుట్టు మిషన్ పంపిణీ

విద్యానగర్, ఫిబ్రవరి 10: మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిరుపేద మహిళకు కుట్టు మిషన్ పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న-శ్రీనివాస్ మాట్లాడుతూ, పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## నిరుత్సాహపరిచిన బడ్జెట్

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 10: అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరుత్సాహపరిచిందని సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్పాదక రంగాలకు నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు.

## దరఖాస్తుల పరిశీలన

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 10: కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తులను అప్‌లోడ్ చేస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీవో జగన్‌మోహన్‌రెడ్డి, ప్రత్యేకాధికారి డాక్టర్ రామకృష్ణ, తాజా మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు, కార్యదర్శులు సంజీవరెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

కొత్తపల్లి, ఫిబ్రవరి 10: నగరంలోని రెవెన్యూ గార్డెన్స్‌లో వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల, ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ పూ బ్రూస్‌లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్తంగా ఈ నెల 25న నిర్వహించే రాష్ట్ర స్థాయి కుంగ్ పూ కరాటే పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ మునీందర్ గౌడ్, పీజీ కళాశాల ఇన్‌చార్జి రమేశ్, పీడీ శ్రీనివాస్, నరేశ్, సీనియర్ మాస్టర్స్ పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్‌సీ ప్రక్రియ పరిశీలన

కలెక్టరేట్, ఫిబ్రవరి 10: నగరంలోని గోడౌన్‌లో కొనసాగుతున్న ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ ప్రక్రియను ఈసీఐ టెక్నికల్ మేనేజర్ నవీన్ డిద్ది శనివారం పరిశీలించారు. ఈవీఎంలు, వీవీప్యాట్ల తనిఖీ, వాటి రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, డీఆర్వో కిరణ్‌కుమార్, ఆయా పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి10: పట్టణానికి చెందిన తిప్పబత్తిని పోచయ్య(65) శుక్రవారం రాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందగా, శనివారం మృతదేహాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ రాధికాశ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ఉమాదేవీరమేశ్, విజయ్‌కుమార్ సందర్శించి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోచయ్య కుటుంబానికి కౌన్సిలర్ లావణ్యా నర్సింహారెడ్డి రూ.5వేలు అందజేశారు.

## అల్ఫోర్స్‌లో 'గ్లేర్-2024'


వేదికపై చిన్నారులతో సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 10: కొత్తపల్లిలోని అల్ఫోర్స్ టెక్నో పాఠశాలలో శనివారం సాయంత్రం నిర్వహించిన అల్ఫోర్స్ 'గ్లేర్-2024' వేడుకలను సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తల్లిదండ్రి విద్యార్థులను పరిశీలిస్తూ, వారిని భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని, పాఠశాలలో నేర్పే అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలి

వీణవంక, ఫిబ్రవరి 10: ఈ నెల 16న దేశ వ్యాప్తంగా తలపెట్టిన కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పిల్లి రవియాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సమ్మె పోస్టర్‌ను మండల కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. సంఘం మండల కో కన్వీనర్ వెంకటేశ్, హమాలీ సంఘం నాయకులు రాజయ్య, రవి, శంకర్, రమేశ్, సదానందం పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన డీపీవో

మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 10: మానకొండూర్ మండల కేంద్రంతో పాటు అన్నారం, లలితాపూర్, శ్రీనివాస్‌నగర్ గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను శనివారం డీపీవో వీర బుచ్చయ్య పరిశీలించారు. శానిటేషన్‌తో పాటు ఇతర అంశాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. పైపులైన్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతు చేయించాలని ఆదేశించారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఎంపీడీవో రాజేశ్వర్ రావు, ఆయా పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలి

గంగాధర, ఫిబ్రవరి 10 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఎంఈవో వేణుకుమార్, ఎంపీవో జనార్దన్‌రెడ్డి సూచించారు. శనివారం బూరుగుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈవో, ఎంపీవో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చిగురుమామిడి, ఫిబ్రవరి 10: ఇందుర్తి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా శనివారం అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనం, ప్రభుత్వ పాఠశాలలను గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీవో శ్రవణ్ కుమార్ పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య పనులు పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో మంటలు

రాంనగర్, ఫిబ్రవరి 10: కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన మేకల పోచాలు ఇంట్లో శనివారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన చుట్టుపక్కల వారు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి వేశారు. ఈ ఘటనలో లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగిందని పోచాలు ఇచ్చిన సమాచారం మేరకు విచారణ జరుపుతున్నామని ఫైర్ సిబ్బంది తెలిపారు.

## ప్రశాంతంగా 'నవోదయ' ప్రవేశపరీక్ష

చొప్పదండి, ఫిబ్రవరి10: జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11వ తరగతుల్లో ప్రవేశం కోసం శనివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 9వ తరగతిలో ప్రవేశానికి 1745 మంది దరఖాస్తు చేసుకోగా, 1023 మంది పరీక్షకు హాజరయ్యారు. 11వ తరగతిలో ప్రవేశానికి 1144 మంది దరఖాస్తు చేసుకోగా, 769 మంది పరీక్ష రాశారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ మంగతాయారు వెల్లడించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED TEACHERS
jobs
★For Following positions, Principals, Trained Graduate Teachers for All, Subjects: NUR to 10th, PET/SUPERVISORS. Krishnaveni Talent Schools, Vemulawada, Interview on 11-02-2024, Timings: 9 am to 1 pm. Cont: 9059819019, 9059092677.
NTK-000

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

COMMERCIAL FOR SALE
★సికింద్రాబాద్, S.D. రోడ్, స్వప్నలోక్-సూర్యకిరణ్ కాంప్లెక్స్, 500 Sft., ఆఫీస్/గోడౌన్, 5వ అంతస్తు, సపరేట్ బాత్‌రూమ్, లిఫ్ట్/పార్కింగ్ కలిగిన కమర్షియల్ స్పేస్ అమ్మకం కొరకు కలదు. సెల్: 9246242210.
NT-319436

CHANGE OF NAME
★I, SYED KHAMRUDDIN SARWAR, S/o. Syed Sarwar, R/o. 1-2-182, Old Bazar, Karimnagar, TS. Changed My Name as SYED QHAMRUDDIN, S/o. Syed Sarwar.
NT-311609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.